## ఉత్తమ ఫలితాలు సాధించిన గురుకుల విద్యార్థినీలను అభినందించిన కలెక్టర్ మాధవీలత




గోపాలపురం, మేజర్ న్యూస్ : గురుకుల విద్యార్థినిలు  కొరపాటి కృష్ణవేణి, కరుటూరీ సౌమ్యలు ఇరువురు ఉత్తమ ఫలితాలు సాధించడం ద్వారా మరింత మందికి స్ఫూర్తి నిచ్చారని జిల్లా కలెక్టర్ డా కే. మాధవీలత అభినందించారు. సోమవారం గోపాలపురం డా బి ఆర్ అంబేద్కర్ గురుకుల బాలికల వసతి గృహం కు విచ్చేసిన సందర్భంగా జిల్లా లో ప్రథమ , ద్వితీయ స్థానంలో నిలిచిన బాలికలకు కలెక్టర్ సన్మానించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాధవీలత మాట్లాడుతూ, కలలు కనండి, వాటినీ సాకారం చేసుకొవాలని భారత రత్న అబ్దుల్ కలామ్ సూచనలకు నిదర్శనంగా ఈ బాలికల ప్రతిభ నిదర్శనంగా నిలుస్తోందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సీనియర్ ఎంపీసీ విద్యార్థిని కొరపాటి కృష్ణవేణి 1000 మార్కులకు 966 లు సాధించి జిల్లా స్థాయిలో ప్రథమ స్థానంలో , సినియర్ బై ఈపిసి విద్యార్థిని కరుటూరి సౌమ్య 1000 మార్కులకు 964 లు సాధించి  జిల్లా స్థాయి లో రెండవ స్థానంలో నిలవడం పట్ల శాలువాతో కలెక్టర్ సత్కరించడం జరిగింది. విద్యార్థులలో ప్రతిభను గుర్తించి ఉత్తమ ఫలితాలు సాధించడం సాధ్యం చేసిన ఉపాధ్యాయులను కలెక్టర్ ప్రశంసించారు. ఈ సందర్భంగా నూటికి నూరుశాతం ఫలితాలు సాధించడం జరిగిందనీ 76 మంది విద్యార్థినిలలో 23 మందికి 900 పైగా మార్కులు సాధించడం జరిగిందీ అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ టి. ఉమాదేవి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కె ఎల్. శివజ్యోతీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎన్నికల విధులను బాధ్యతగా నిర్వర్తించాలి

**- ఎన్నికల అధికారి కె.మాధవిలత**



**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** ఎన్నికల విధులు కేటాయించిన సిబ్బంది అందరూ ఎంతో బాధ్యతగా వారికీ కేటాయించిన విధులను నిర్వర్తించాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డా . కె. మాధవిలత, అర్బన్ రిటర్నింగ్ అధికారి కే. దినేష్ కుమార్ లు పేర్కొన్నారు. సోమవారం స్థానిక ఆర్ట్స్ కళాశాల నందు రాజమండ్రి అర్బన్ నియోజక వర్గ పిఓలు, ఏపీవో లకు శిక్షణ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ కె మాధవ్ లత ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి కే. మాధవీలత మాట్లాడుతూ ఎన్నికల సిబ్బందికి కేటాయించిన విధులను ఎన్నికల నియమావళి, నిబంధనలకు అనుగుణంగా పాటించాల్సిందిగా స్పష్టం చేశారు. ఎన్నికల కమిషన్ రూపొందించిన మార్గదర్శకాలు మేరకు గతంలో కంటే ఎన్నికలు ఎంతో సులభతరంగా రూపొందించి, ఆమేరకు దిశా నిర్దేశనం చేయటం జరిగిందని అన్నారు. ప్రతి ఒక్కరికి పూర్తి స్థాయిలో ఈవీఎం ల పై అవగాహన కల్పించడం కోసం, ట్రైనింగ్ నిమిత్తం కేటాయించిన వాటినీ అందుబాటులో ఉంచామని తెలిపారు. పోలింగు రోజున విధులను నిర్వర్తించే అధికారులు సిబ్బంది ఎన్నికల సమయంలో ముఖ్యమైన నాలుగు ఐదు రోజులు ఎంతో ఓపికగా జాగ్రత్తగా విధులు నిర్వర్తించాల్సి ఉందన్నారు. ఆమేరకు విధుల్లో బాధ్యత వహిస్తే సజావుగా వివిధ దశల్లో చెయ్యవలసిన ఎన్నికల విధులను చక్కగా ఎటువంటి అవాంతరాలు లేకుండా సత్ఫలితాలను సాధించగలరని అన్నారు. మాక్ పోలింగ్, పోలింగు ప్రక్రియ నుంచి, ఎన్నికల సిబ్బంది పోలింగ్ ముగిసే వరకు జగ్రత్తగా విధి నిర్వహణలో జవాబుదారీ తనం కలిగి ఉండాలన్నారు. ముఖ్యంగా ఓటింగు ప్రక్రియ పూర్తి అయిన తరువాత ఈవిఎమ్ కి చెందిన క్లోజింగ్ నొక్కటం మర్చిపోవద్దని ఆమె సూచించారు. గతంలో సీల్ కవర్లను ముందు రోజే తయారు చేసుకోవాల్సి వచ్చేదని ప్రస్తుతం అదే రోజు సీల్ కవర్ తయారు చేసుకోవచ్చని ఆమె అన్నారు. మాస్టర్ ట్రైనర్ల ద్వారా పోలింగ్ మెటీరియల్ డిస్ట్రిబ్యూషన్ నుంచి రీసీప్షన్ వరకు వివిధ దశల్లో నిర్వర్తించాల్సిన విధులు బాధ్యతలు పై అవగాహన కల్పించడం జరిగిందన్నారు. సంభందిత శిక్షణ కార్యక్రమానికి చెందిన వీడియో క్లిప్పింగ్ కూడా అందుబాటులో ఉంచడం జరిగిందనీ, పునశ్చరణ చేసుకోవడం వల్ల ఎన్నికల ప్రక్రియ విజయవంతంగా నిర్వహించడం సాధ్యం అవుతుందని అన్నారు. అందరం సమన్వయంతో పనిచేయాలని ఆయన కోరారు. శిక్షణా కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తో పాటు రాజమహేంద్రవరం అర్బన్ రిటర్నింగ్ అధికారి మున్సిపల్ కమిషనర్ దినేష్ కుమార్ అదనపు కమిషనర్ పీఎం సత్యవేణి అర్బన్ తాసిల్దార్ ఆంజనేయులు పిఓలు ఏపీవోలు ఇతర పోలింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. పిఓలకు ఏపీ వాళ్లకు శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న సిబ్బందికి సూచించారు సోమవారం ఉదయం స్థానిక ఆర్ట్స్ కళాశాల నందు నిర్వహించిన పిఓలు ఏపీవో లకు శిక్షణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కె మాధవ్ లత మాట్లాడుతూ ఎన్నికల సిబ్బందికి కేటాయించిన విధులను ఎన్నికల నియమా వాళ్ళని నిబంధనలు కనుగొనంగా పాటించాల్సిందిగా ఆమె విజ్ఞప్తి చేశారు గతంలో కంటే ఎన్నికలు ఎంతో సులభతరంగా ఏర్పాటు చేయటం జరిగిందని ఆమె అన్నారు ప్రతి ఒక్కరికి ఈవీఎంలను అందుబాటులో ఉంచడం జరిగిందని సిబ్బంది ఎన్నికల సమయంలో ముఖ్యమైన నాలుగు ఐదు రోజులు ఎంతో ఓపికగా జాగ్రత్తగా విధులు నిర్వర్తించి సత్ఫలితాలను సాధించాలని ఆమె అన్నారు ఎన్నికల సిబ్బంది పోలింగ్ అనంతరం క్లోజింగ్ పట్టదు నొక్కటం మర్చిపోవద్దని ఆమె సూచించారు ఈరోజు కొత్త యాపను డౌన్లోడ్ చేసుకోవటం జరుగుతుందని ఆమె అన్నారు గతంలో సీల్ కవర్లను ముందు రోజే తయారు చేసుకోవాల్సి వచ్చేదని ప్రస్తుతం అదే రోజు సీల్ కవర్ తయారు చేసుకోవచ్చని ఆమె అన్నారు. శిక్షణా కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తో పాటు రాజమహేంద్రవరం అర్బన్ రిటర్నింగ్ అధికారి మున్సిపల్ కమిషనర్ దినేష్ కుమార్ అదనపు కమిషనర్ పీఎం సత్యవేణి , అర్బన్ తహసీల్దార్ ఆంజనేయులు పిఓలు ఏపీవోలు ఇతర పోలింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రయాణికుల కోసం బస్ షెల్టర్ ఏర్పాటు చేసిన ఆంధ్రాబ్యాంక్ ఉద్యోగులు

**- అభినందనలు తెలిపిన యూనియన్ బ్యాంక్ రీజనల్ హెడ్ సాయిమనోహర్**






**కాకినాడ, మేజర్ న్యూస్ :** ప్రయాణికులకు నీడను ఇచ్చేందుకు ఆంధ్రాబ్యాంక్ ఉద్యోగులు అంతకలిసి కాకినాడ సామర్లకోట ప్రధాన రహదారిపై బస్ షెల్టరును ఏర్పాటు చేయడం అభినందనీయం అని యూనియన్ బ్యాంక్ రీజనల్ హెడ్ సాయిమనోహర్ పేర్కొన్నారు.కాకినాడ ప్రతాప్ నగర్ వద్ద ఆంధ్రాబ్యాంక్ ఎంప్లాయిన్ యూనియన్ నూతనంగా నిర్మించిన బస్ షెల్టర్ ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. సంఘ నాయకులు జె. సత్యనారాయణ అధ్యక్షత వహించగా యూనియన్ బ్యాంక్ రీజనల్ హెడ్ సాయిమనోహర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.

కార్యక్రమంలో పాల్గొన్న అతిధులకు కండువా వేసి పుష్పాగుచ్చం అందించి స్వాగతం పలికారు. కార్యక్రమంలో పాల్గొన్న రీజనల్ హెడ్ సాయిమనోహర్ కొబ్బరికాయలు కొట్టి రిబ్బన్ కత్తిరించి ప్రారంబించారు. అదేవిదంగా యూనియన్ సభ్యులు కొబ్బరికాయలు కొట్టి ఆంధ్రాబ్యాంక్ వ్యవస్థాపకులు పట్టాబి సీతారామయ్య చిత్రపతానికి పుష్పాంజలిని ఘటించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సాయిమనోహర్ మాట్లాడుతూ ప్రయాణికులకు నీడను ఇచ్చేందుకు ఆంధ్రాబ్యాంక్ ఉద్యోగులు అంతకలిసి కాకినాడ సామర్లకోట ప్రధాన రహదారిపై బస్ షెల్టరును ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు.ఈ కార్యక్రమంలో యూనియన్ బ్యాంక్ డిప్యూటి రీజనల్ హెడ్ రంగరావు, ఆంధ్రబ్యాంక్ ఉద్యోగులు సంఘం నాయకులు ఎన్.సత్యనారాయణ, వి.ఎస్.ఎన్.మూర్తి, తాతారావు,సుధాకర్, ఆదినారాయణ మూర్తి, జె.ఎన్.వి.శ్రీనివాసరావు,దుర్గాప్రసాద్,జగ్గరాజు, పి.వి.వి., ఆర్.జి.రామారావు, శ్రీనివాసరావు, ఆర్.ఎస్.పి. గంటి భాస్కరరావు, కోటేష్, కృష్ణమోహన్, పెద్ద సంఖ్యలో బ్యాంక్ ఉద్యోగులు పాల్గొన్నారు.

## తెలుగుదేశంలోకి పలువురు చేరిక



**సామర్లకోట, మేజర్ న్యూస్ :** సామర్లకోట పట్టణ పరిధి 11వ వార్డు వీర్రాఘుపురంలో ఆకుల శివరామకృష్ణ, తదితర తన అనుచరులు సుమారు 30 మంది తెలుగుదేశం పార్టీలోకి చేరారు. సామర్లకోట పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు అడబాల కుమార్ స్వామి, కార్యదర్శి బదుగు శ్రీకాంత్ ఆధ్వర్యంలో సోమవారం సాయంత్రం నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే చినరాజప్ప పాల్గొని పార్టీలోకి చేరిన వారికి కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చినరాజప్ప, జనసేన జిల్లా పార్టీ అధ్యక్షులు తుమ్మల రామస్వామి లు మాట్లాడుతూ తెలుగుదేశం జనసేన బిజెపి కూటమి విజయానికి కృషి చేయాలని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం జనసేన బిజెపి కూటమి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

### రామాలయం శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న వైసీపీ ఎంపీ అభ్యర్థి సునీల్, వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి దొరబాబు



**పెద్దాపురం, మేజర్ న్యూస్ :** సోమవారం పెద్దాపురం పట్టణ పరిధి వరహాలయ్య పేటలో నూతనంగా నిర్మిస్తున్న రామాలయం శంకు స్థాపన కార్యక్రమంలో పెద్దాపురం వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి దవులూరి దొరబాబు, సతీమణి చంద్రకళ దంపతులు, కాకినాడ వైఎస్ఆర్సిపి పార్లమెంట్ అభ్యర్థి చలమలశెట్టి సునీల్, పెద్దాపురం మున్సిపల్ చైర్ పర్సన్ బొడ్డు తులసి మంగతాయారు, వైస్ చైర్మన్ నెక్కంటి సాయి ప్రసాద్,ఆగ్రో డైరెక్టర్ సయ్యద్ జానీ తదితరులు పాల్గొని రామాలయం నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో రామాలయం నిర్మాణ కమిటీ సభ్యులు. బైలపూడి సత్య నారాయణ, దాసరి సూర్యనారాయణ, బొడ్డు ప్రకాష్, కౌన్సిలర్లు తాతికొండ వెంకటలక్ష్మి పెదకాపు, గోళ్ళ విజయలక్ష్మి, నల్లల గోవిందు, ఇనుకొండ విష్ణు పాల్గొన్నారు.

### అధినేతకు కృతజ్ఞతలు... తోటి నాయకులకు శుభాకాంక్షలు

**- రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సుంకర పావని**



**కాకినాడ,మేజర్న్యూస్ :** తనపై ఎంతో నమ్మకం ఉంచి తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శిగా నియమించిన తమ అధినేత నారా చంద్రబాబు నాయుడుకి,నారా లోకేష్‌కి, అచ్చెన్న నాయుడుకి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు మాజీ మేయర్ సుంకర పావని తెలిపారు. అలాగే తనకు తెలుగుదేశం పార్టీలో అండదం డలుగా ఉంటూ ఎల్లప్పుడు ప్రోత్సహిస్తున్న యనమల రామకృష్ణు డుకి, నిమ్మకాయల చినరాజప్పకి కృతజ్ఞులు తెలిపారు.తెలుగుదేశం పార్టీ విడుదల చేసిన రాష్ట్ర కమిటీలో కాకినాడ పట్టణానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకురాలు సుంకర పావనికి కార్యనిర్వాహక కార్యదర్శిగా హెూదా కలిగింది. తమ పార్టీ అధినేత చంద్రబాబుకు సుంకర పావని కృతజ్ఞతలు తెలియజేశారు. అదేవిధంగా తనతోపాటు రాష్ట్ర కమిటీలో వివిధ పదవుల్లో ఎంపికైన తోటి పార్టీ నాయకులకు సుంకర పావని శుభాకాంక్షలు తెలిపారు.

## భవన నిర్మాణ కార్మికునికి ఆర్ధిక సహాయం అందజేయాలి



**పెద్దాపురం, మేజర్ న్యూస్ :** ఇటీవల షార్ట్ సర్క్యూట్ వల్ల కరెంట్ షాక్ గురై మృతి చెందిన నిర్మాణ కార్మికునికి ఆర్థిక సహాయం అందించాలని కోరుతూ సోమవారం పెద్దాపురం పట్టణంలోని అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్‌కు వినతి పత్రం అందించారు.

ది.పెద్దాపురం పట్టణ తాపీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు గదులు నూకరాజు ఆధ్వర్యంలో పెద్దాపురం లేబర్ కార్యాలయం వద్ద భవన నిర్మాణ కార్మికుడు కునిశెట్టి వీర నాగేశ్వరరావు కుటుంబానికి ఆర్థిక సహాయం అందించాలని నిరసన ధర్నా జరిగింది. ఈ ధర్నాకు ముఖ్య అతిథిగా ఏపీ బిల్డింగ్ & అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ అనుబంధ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్ హాజరయ్యారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ మృతుని కుటుంబానికి తక్షణమే ఆర్థిక సాయం అందజేయాలని ఆయన డిమాండ్ చేశారు. పెద్దాపురం మండలం కట్టమూరు గ్రామంలో మార్చి 23వ తేదీన అల్లు అప్పారావు బిల్డింగ్ నిర్మాణంలో కునిశెట్టీ వీర నాగేశ్వరరావు అనే భవన నిర్మాణ కార్మికుడు పిల్లర్స్ కాంక్రీట్ వేసి ఎలక్ట్రికల్ వైబ్రేటర్ తో కోరుతుండగా షార్ట్ సర్క్యూట్ వల్ల కరెంట్ షాక్ గురై మృతి చెందిన విషయం తెలిసినదే. కనీసం మానవుతాదృతంతో మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం ఇప్పటివరకు బిల్డింగ్ యజమాని అల్లు అప్పారావు మృతుని కుటుంబానికి చెల్లించలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. బిల్డింగ్ నిర్మాణాల్లో 90,23 లేబర్ ఆక్ట్ ప్రకారం పని ప్రదేశాల్లో మరణాలు జరిగిన గాయాలైన, నిర్మాణంలో మృతుని కుటుంబానికి న్యాయం చేసి ఆర్థిక సహాయం అందించాలని, ఆర్థిక సాయం అందించే వరకు యూనియ తరపున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు. సంబంధింత అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ సెక్రటరీ బత్తుల మురళీకృష్ణ, తోట శ్రీను, ఎర్ర రామకృష్ణ, అల్లాడ అప్పారావు, ఎర్ర చక్రధర్ రావు, చింతల రెడ్డి వీరబాబు, కొండా దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## సార్వత్రిక ఎన్నికలు సమర్ధవంతంగా పూర్తి చేయుటకు అత్యంత ప్రాధాన్యత

**- రిటర్నింగ్ అధికారి, జెసి తేజ్ భరత్**



**రాజమహేంద్రవరం రూరల్, మేజర్ న్యూస్ :** సార్వత్రిక ఎన్నికలకు సమర్ధవంతంగా పూర్తి చేయడంలో ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారులకు సంబంధించి విధుల నిర్వహణా అత్యంత ప్రాధాన్యత కలిగి ఉన్నట్లు రాజమండ్రి రూరల్ అసెంబ్లీ నియోజకవర్గం, రిటర్నింగ్ అధికారి/ జిల్లా జాయింట్ కలక్టరు ఏన్.తేజ్ భరత్ స్పష్టం చేశారు. సోమవారం ఉదయం సాధారణ ఎన్నికలు-2024 కవలగొయ్య ఫ్యూచర్ కిడ్స్ స్కూల్ నందు అసెంబ్లీ స్థాయి మాస్టర్ ట్రైనర్ లు(ఏ ఎమ్ ఎల్ టి) ల ఆధ్వర్యంలో పీవో ఎపిఓ లకి తొలి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజమండ్రి రూరల్ నియోజక వర్గ ఆర్వో , జెసి ఎన్. తేజ్ భరత్ మాట్లాడుతూ రూరల్ నియోజక వర్గ పరిధిలో ఏప్రిల్ 15 వ తారీకు న 774 మంది ఎన్నికల సిబ్బంది కి ఎన్నికల ప్రక్రియలో నిర్వర్తించాల్సిన బాధ్యత లపై అవగాహన కల్పించడం జరిగిందన్నారు. పోలింగ్ ముందు రోజున, పోలింగు రోజున చెయ్యవలసిన విధులు నిర్వహించే క్రమంలో చక్కటి సమన్వయం సాధించడం ముఖ్యం అన్నారు. ప్రిసైడింగ్ అధికారులు సమర్ధవంతంగా సమన్వయం సాధించడం ద్వారా ఎన్నికల విధులకు ఆటంకం లేకుండా పూర్తి చెయ్యడం సాధ్యం అన్నారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే ప్రతి ఒక్కరికి ఓటు హక్కును కల్పించడం జరుగుతుందనీ తేజ్ భరత్ అన్నారు. ఈ శిక్షణ కార్యక్రమం లో పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియ లో శిక్షణ తరగతులకు హాజరైన వారి నుంచి ఫారం-12 లను కూడా స్వీకరించడం జరిగిందన్నారు. ఆమేరకు గ్రామ రెవిన్యూ అధికారు లకు సూచనలు ఇచ్చామన్నారు. శిక్షణా తరగతి గదులు సందర్శించి హాజరు అయిన ఎన్నికల సిబ్బంది తో మాట్లాడి తగిన సూచనలు ఇవ్వడమైనది. ఎపిక్ నిర్ధారణ కోసం డిజిటల్ అసిస్టెంట్ లకు కూడా వారి పాత్రను వివరించి తగిన సూచనలు ఇవ్వడమైన దన్నారు. శిక్షణలో భాగంగా వారికీ అందచేసిన శిక్షణ పై మూల్యాంకన పరిక్ష నిర్వహించినట్లు తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమం లో ,డిప్యూటీ కలెక్టర్ ఐ. సాయి బాబు, రూరల్ తహశీల్దార్ వై. కె. వి. అప్పారావు, కడియం తహశీల్దార్ బి. రమాదేవి, ప్లానింగ్ అధికారి కోటయ్య , డిప్యూటీ తహశీల్దార్లు , మాస్టర్ ట్రైనర్ లు, పీ వో లు, ఎపిఓ లు, రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల ప్రక్రియను ఎంతో సరళీకృతం చేయడం జరిగింది

**- కలెక్టర్ మాధవీలత**



**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** ఎన్నికల ప్రక్రియని ఎన్నికల కమీషన్ ఎంతో సరళీకృతం చెయ్యడం జరిగిందనీ కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డా కే. మాధవీలత పేర్కొన్నారు. సోమవారం సాయంత్రం స్థానిక పిడీం గొయ్యి ఫ్యూచర్ కిడ్స్ స్కూల్లో రూరల్ నియోజక వర్గ పి వో, ఎపివోల శిక్షణ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ తేజ్ భరత్‌తో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాధవీలత మాట్లాడుతూ, ఎన్నికల విధులు రాజ్యాంగ బద్ధత కలిగి నిర్వహించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. గతం కంటే భిన్నంగా ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగేందుకు ఎన్నో సరళీకృత విధానాలను ఎన్నికల కమీషన్ రూపొందించడం జరిగిందనీ తెలియ చేశారు. విధుల్లో ఎటువంటి నిర్లక్ష్య వైఖరి వ్యవహరించకుండా , నిబద్ధత కనపరిచితే విజయవంతంగా నిర్వహించడం సాధ్యం అవుతుందని మాధవీలత తెలియ చేశారు. ఎన్నికల ప్రక్రియ గత ఏడాది కాలంగా వివిధ స్థాయిలో అధికారులూ ఎంతో కసరత్తు చేసి, ప్రస్తుతం ఎన్నికల నిర్వహణా కు చేరుకోవడం జరిగిందనీ తెలియ చేశారు. అందరం సమన్వయంతో కలిసి పనీ చెయ్యడం ద్వారా మాత్రమే ఎన్నికల సజావుగా పూర్తి చెయ్యడం సాధ్యం అవుతుందని అన్నారు. పోలింగు ముందు రోజు ఫెసిలిటెషన్ కేంద్రం వద్ద పోలింగ్ మెటీరియల్ తీసుకోవడం దగ్గర నుంచి పోలింగ్ ముగిసిన తదుపరి రిసెప్షన్ కేంద్రం వద్ద వాటినీ అందచేసే వరకు బాధ్యత అందరిపై ఉందన్నారు. టీమ్ లీడర్ గా ప్రిసైడింగ్ అధికారులు సమర్ధవంతంగా పనీ చేస్తే ఎన్నికలను జిల్లాలో పూర్తి చెయ్యడం సాధ్యం అవుతుందని తెలిపారు. ఎన్నికల విధులలో నియమించిన ఉద్యోగులు విధులకు తప్పని సరిగా హాజరు కావాలని కోరారు.

## మల్లేపల్లిలో ప్రధమ సప్తాహ మహెూత్సవం



**గండేపల్లి, మేజర్ న్యూస్ :** గండేపల్లి మండలం మల్లేపల్లి పాతూరు లో వేంచేసియున్న శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానము నందు శ్రీ గౌరీ శంకర బాల భక్త భజన సమాజం వారి ఆధ్వర్యంలో ప్రథమ సప్తాహ మహెూత్సవ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. శుక్రవారం నుంచి ప్రారంభించిన ఈ కార్యక్రమం సోమవారం కు నాలుగవ రోజు. ఏడు రోజులు పాటు జరుగు ఈ కార్యక్రమానికి దేవస్థాన ప్రధానఅర్చకులు మరింగంటివెంకట రామకృష్ణ మాచార్యులు చేతుల మీదుగా ప్రతిరోజు తెల్లవారుజామున సుప్రభాత సేవ, నామ సంకీర్తనతో ఉదయంసహస్రనామపూజాదికాలు,రాత్రి అష్టోత్తర పూజా, భోగనివేదన, నీరాజన మంత్రపుష్పాలు పంచ ఉపచారాలు శ్రీ స్వామివారికి జరుగును. గ్రామ పురోహితులు చింతా అరుణ కుమార్ శర్మ ఆధ్వర్యంలో గురువారం విశేష పూజాదికాలు, సుందరకాండ, హనుమాన్ చాలీసా పారాయణలు, వివిధ దేవతా హెూమములు,రామాయణంపైఉపన్యాసం,పూర్ణహుతి జరపబడును. ఏడిద వెంకటరావు బృందంచే పవళింపు సేవ, ప్రభాత సేవ. అంగర గ్రామానికి చెందిన సువర్ణ హస్త సింహ తలాట సన్మానితులు బరిసెట్టి రామకృష్ణ, కోదండరామ భజన సమాజం. మృదంగం పి వీరభద్రం,హార్మోనియం దుంపలపూడి సత్తిబాబు. సువర్ణ హస్త ఘంటా కంకణ గొల్ల కోట ఏడుకొండలు వారి కుమారుడు నాని బృందం. డోలుపాలమూరుబాబ్జి. రామకుర్తి సత్యనారాయణ,కొప్పుల రామకృష్ణ, వీరపురెడ్డి వెంకటేశ్వరరావు, అక్కిరెడ్డి నాగేశ్వరరావు, పరిసర గ్రామ భజన సమాజములతో, సువర్ణ ఘంటాకంకణ సన్మానితులు పండూరి సత్యనారాయణ గురువు, మరియు గ్రామస్తులు,ఇతర గ్రామస్తుల సహాయ సహకారాలతో ఈ బృహత్ కార్య క్రమాలు జరుగును. అనంతరం ఆఖరి రోజు శనివారం భారీ అన్న సమారాధన జరుపబడినని శ్రీగౌరీ శంకర బాల భక్త సమాజం వారు తెలియజేశారు.

## కొత్తపేటకు చేరిన ఈవిఎం యంత్రాలు



**కొత్తపేట, మేజర్ న్యూస్ :** జరగబోయే సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో పార్లమెంట్ కు సంబంధించిన ఈవీఎం యంత్రాలు ఆదివారం రాత్రి కొత్తపేటకు చేరుకున్నాయి. స్థానిక ఆర్డీఓ, రిటర్నింగ్ అధికారి జి.వి.వి సత్యనారాయణ ఆధ్వర్యంలో రెవెన్యూ సిబ్బంది కొత్తపేట బాయ్స్ హైస్కూల్ వద్ద స్ట్రాంగ్ రూమ్ ఏర్పాటు చేశారు. ప్రధాన రాజకీయ పార్టీల నాయకులు స్ట్రాంగ్ రూమ్‌ల వద్దకు చేరుకున్నారు. అధికారులు వారి సమక్షంలో ఈవీఎం యంత్రాలను తీసుకోవచ్చిన వాహనాలను వారి సమక్షంలో తెరచి వాటినీ స్ట్రాంగ్ రూమ్‌లో పెట్టించారు.ఈ సందర్భంగా రెవిన్యూ అధికారులు మాట్లాడుతూ అసెంబ్లీ పరిధిలో మొత్తం 262 పోలింగ్ బూతులు ఉన్నాయని, వీటికోసం 314 బ్యాలెట్ యూనిట్లు,314 కంట్రోలింగ్ యూనిట్లు,340 వి.వి ప్యాడ్లు యంత్రాలను ఇక్కడ భద్రపరచినట్లు రిటర్నింగ్ అధికారి వివరించారు.

262 బూతుల కోసం అదనంగా ముందుస్తూ జాగ్రత్త చర్యల్లో భాగంగా ఈవిఎం యంత్రాలు అదనంగా ఉన్నట్టు చెప్పారు.రాజకీయ పార్టీలకు చెందిన నాయకుల సంతకాలు సేకరించి స్ట్రాంగ్ రూమ్‌లను మూసివేశారు. రావుల పాలెం సి.ఐ రామ్ కుమార్ ఆధ్వర్యంలో సి.ఐ.ఎస్.ఎఫ్ సిబ్బందితో స్ట్రాంగ్ రూమ్ వద్ద కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు.

తూర్పుగోదావరి
మంగళవారం
16 ఏప్రిల్ 2024





# వైసీపీలో చేరికలు

**కాకినాడ, మేజర్ న్యూస్ :** మాజీ కార్పొరేటర్ జేడీ పవన్ ఆధ్వర్యంలో సామర్లకోట రోడ్డులోని ఐడియాల్ కళాశాల ప్రాంతంలోని మహిళలు, యువకులు భారీగా వైసీపీలో చేరారు. వీరికి కాకినాడ నగర ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర రెడ్డి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను ఐడియల్ కళాశాలలోనే చదువుకున్నానని, ఈ ప్రాంతమంటే ప్రత్యేక అభిమానం ఉందన్నారు. ఈ ప్రాంత అభివృద్ధికి ఏన్నో నిధులు వెచ్చించామని, సమస్యలు తన దృష్టికి తెస్తే పరిష్కరిస్తానని అన్నారు. నగరంలో తనను, రాష్ట్రంలో జగన్ ప్రభుత్వాన్ని తిరిగి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు మాకిరెడ్డి శేషుకుమారి, నల్లబిల్లి సుజాత, రొకళ్ళ సత్యనారాయణ, చినబాబు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల విధులు సక్రమంగా నిర్వర్తించాలి

**– ఐటీడీఏ పిఓ కావూరి చైతన్య**



**చింతూరు, మేజర్ న్యూస్ :** పోలింగ్ ఆఫీసర్లు, అసిస్టెంట్ పోలింగ్ ఆఫీసర్లు తమ విధులను సక్రమంగా నిర్వహించాలని చింతూరు ఐటిడిఎ పిఓ కావూరి చైతన్య పేర్కొన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికల సందర్భంగా పోలింగ్ ఆఫీసర్లు, అసిస్టెంట్ పోలింగ్ ఆఫీసర్లకు ఎర్రంపేట ఏపీఆర్ స్కూలు నందు సోమవారం శిక్షణ ఇచ్చారు. ఎన్నికలు జరిగి ఐదేళ్లు కావస్తున్నందున, విధులు ఎలా నిర్వహించాలి అనే అంశాలపై శిక్షణ ఇచ్చారు. ఈవీఎంల పనితీరు, ఓటింగ్ విధానము, కొన్ని అంశాలు బోర్డుపై, మరి కొన్ని అంశాలు వీడియోల ద్వారా శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ ఎండి నాజీముల్లాషా, పోలింగ్ ఆఫీసర్లు, అసిస్టెంట్ పోలింగ్ ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు.

# స్ట్రాంగ్ రూములకు గట్టి భద్రత

**– సబ్ కలెక్టర్ ప్రశాంత్ కుమార్**

**– ఎన్నికలకు సంబంధించి రంపచోడవరం వచ్చిన ఈవీఎంలు, వివి ప్యాంట్లు**

**రంపచోడవరం,మేజర్‌న్యూస్ :** త్వరలో జరగబోవు సార్వత్రిక ఎన్నికలకు ఈవీఎంలు. వివి ప్యాడ్లు పాడేరు నుంచి వచ్చినవాటిని వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో స్ట్రాంగ్ రూములో భద్రపరచడం జరిగిందని 53 రంపచోడవరం అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి యస్.ప్రశాంత్ కుమార్ పేర్కొన్నారు. సోమవారం స్థానిక గిరిజన బాలుర వసతిగృహం ప్రాంగణంలోపాడేరునుండి రంప చోడవరం వచ్చిన ఈవీఎంలు,వివి పాడ్లు రంపచోడవరం నియోజకవర్గ పరిధిలో అరకు పార్లమెంటుకు సంబంధించిన ఈవీఎంలు, వివి ప్యాడ్లు రెండు కంటైనర్లలో వచ్చినవాటిని వివిధ రాజకీయ పార్టీలకు సంబంధించిన ప్రతినిధులతో రంపచోడవరం అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి యస్. ప్రశాంత్ కుమార్, రంపచోడవరం అడిషనల్



ఎస్పీ జగదీష్ సమక్షంలో కంటైనర్లలో వచ్చిన ఈవీఎంలు, వివి పాడ్లు రెండు వాహనాలలో వచ్చిన ఈవీఎంలు, వివి ప్యాడ్ వాహనాల సీలులను ఓపెన్ చేసి స్ట్రాంగ్ రూములలో భద్ర పరచడం జరిగింది. ఈ సందర్భంగా రంపచోడవరం అసెంబ్లీ నియోజ కవర్గ రిటర్నింగ్ అధికారి యస్.ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ రంపచోడవరం అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో అరకు పార్లమెంటుకు సంబంధించిన 11 మండలాలలో 399 పోలింగ్ కేంద్రాలకు గాను 518 ఈవీఎంలు, 518 వివి ప్యాడ్లు, 518 బ్యాలెట్ యూనిట్, 518 కంట్రోల్ యూనిట్లు ఈ నియోజకవర్గానికి రావడం జరిగిందని ఆయన తెలిపారు. ఎన్నికలకు సంబంధించిన ఈవీయంలు. వివి ప్యాడ్లు ప్రతిష్టాత్మకమైన భద్రతతొ స్ట్రాంగ్ రూమ్ దగ్గర ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఈవీఎంల. వివి ప్యాడ్ల స్ట్రాంగ్ రూమ్ పరిధిలో పరిధిలో ఇతరులకు ఎట్టి పరిస్థితుల్లోనూ ఎవరికి అనుమతి ఉండదని ఆయన తెలిపారు, అదేవిధంగా వివిధ రాజకీయ పార్టీలకు సంబంధించిన ప్రతినిధుల సమక్షంలో స్ట్రాంగ్ రూములో భద్రపరిచి సీల్ వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తాసిల్దారు ఎ.కృష్ణ జ్యోతి, డిప్యూటీ తాసిల్దార్లు ఎన్.వి.వి. సత్యనారాయణ, బి. రాజు, చైతన్య, శ్రీధర్, విశ్వనాథం, శివ, సర్కిల్ ఇన్స్పెక్టర్ వి. వెంకటేశ్వరరావు, వివిధ రాజకీయ పార్టీలకు చెందిన పి.శ్రీనివాసరావు, కె.బాలకృష్ణ, చుక్క. సంతోష్ కుమార్, కృష్ణారెడ్డి, సీనియర్ సహాయకులు టి. లక్ష్మణరావు, ఇందిరా బాయ్, పాలు బాబు,వీఆర్వోలు గణపతి, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# బూత్ కన్వీనర్లకు దిశనిర్దేశం చేసిన కందుల బూరుగుపల్లి



**పెరవలి, మేజర్ న్యూస్ :** కానూరు "వైనాట్" ఫంక్షన్ హాల్ నందు ఏప్రిల్ 15వ తేదీ బుధవారం నిడదవోలు నియోజకవర్గం ఉండ్రాజవరం మండలం జనసేన తెలుగుదేశం భారతీయ జనతా పార్టీలకి సంబంధించి బూత్ కన్వీనర్ మరియు బూత్ వారియర్స్‌కి వర్క్ షాప్ నిర్వహించి దిశా నిర్దేశం చేసిన మన నిడదవోలు నియోజకవర్గం జనసేన తెలుగుదేశం భారతీయ జనతా పార్టీల ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కందుల దుర్గేష్ నిడదవోలు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ మాజీ శాసనసభ్యులు మరియు ఇంఛార్జి బూరుగుపల్లి శేషారావు మరియు నిడదవోలు నియోజకవర్గం తెలుగుదేశం జనసేన పార్టీల సమన్వయ కర్త భోగవల్లి ప్రసాద్ ఈ సందర్భంగా విచ్చేసిన మూడు పార్టీలకు చెందిన బూత్ కన్వీనర్లకు పోలింగ్ రోజు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు.

## కట్టమూరులో "స్వీప్" కార్యక్రమంలో మానవహారం



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** భారత ఎన్నికల సంఘం రానున్న సార్వత్రిక ఎన్నికల్లో నూరు శాతం పోలింగ్ లక్ష్యంగా పని చేస్తుందని, దీనికి ప్రతీ ఒక్క ఓటరు సహకరించాలని పెద్దాపురం ఎంసీసీ కన్వీనర్, ఎంపీడీఓ. ఎం.ఉషా రాణి అన్నారు. స్వీప్ అవగాహన కార్యక్రమాల్లో భాగంగా సోమవారం మండలంలోని కట్టమూరు గ్రామంలో ఆమె ప్రజలకు ఓటు హక్కు వినియోగంపై అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ ఉషారాణి మాట్లాడుతూ ఓటు కలి గిన ప్రతీ ఒక్కరూ ఓటుహక్కు వినియోగించు కోవాలన్నారు. స్వీప్ లక్ష్యాన్ని నెరవేర్చే దిశగా అధికార యంత్రాంగం పనిచేస్తుందని ఎం పీడీఓ తెలిపారు. దీనిలో భాగంగా ఓటు ప్రాముఖ్యతను తెలియజేస్తూ మానవహారం కార్యక్రమం నిర్వహించారు. అనంతరం పంచాయతీలోని పోలింగ్ స్టేషన్స్ ను ఎంపీడీవో పరిశీలించారు. పంచాయతీ కార్యదర్శి, సిబ్బంది పాల్గొన్నారు.

# అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** అగ్ని ప్రమాదాల నివారణపై సోమవారం పెద్దాపురం ఏడిఎఫ్ఓ ఎం శ్రీహరి జగన్నాథ్ సూచనల మేరకు ఫైర్ సిబ్బంది అగ్ని ప్రమాదాల నివారణ వారోత్సవాల్లో భాగంగా సామర్లకోట రైల్వే స్టేషన్, బస్ స్టేషన్, పెద్దాపురం బస్ స్టేషన్, తోపాటు పట్నంలోని పలు వ్యాపార సంస్థల వద్ద కరపత్రాలు పంపిణీ చేసి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలలో వీరబాబు,సుధాకర రావు,నానాజీ,యాకూబ్ పాల్గొన్నారు.

## వేసవిలో త్రాగునీటి సరఫరాకు ప్రత్యేక చర్యలు



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** పెద్దాపురం మండలంలో గల 23 గ్రామ పంచాయతీల పరిధిలో వేసవి దృష్ట్యా ప్రజలకు త్రాగునీటి సమస్య లేకుండా చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో ఎం ఉషారాణి పంచాయతీ సెక్రెటరీ ల ను ఆదేశించారు. సోమవారం పెద్దాపురం మండల పరిషత్ సమావేశపు హాలు నందు ఎంపీపీ పెంకి సత్యవతి అధ్యక్షతన మండల పరిషత్ సమావేశం జరిగింది. ఈ సందర్బంగా ఎంపీడీవో ఎం ఉషారాణి మాట్లాడుతూ వేసవిని దృష్టిలో పెట్టుకొని పంచాయతీలలో త్రాగునీటి సరఫరా ఎటువంటి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలని పంచాయతీ సెక్రటరీలను ఆమె సూచించారు. అలాగే శానిటేషన్ పై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు.

అలాగే పంచాయతీల ఆధ్వర్యంలో గ్రామాల్లో చలివేంద్రాలు ఏర్పాటు చేసినట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఈవో అండ్ పిఆర్‌డి నక్క సత్యనారాయణ మూర్తి, వివిధ శాఖల అధికారులు,పంచాయతీ సెక్రటరీలు భారతి, నిర్మలాదేవి శ్యామలదేవి, వెన్న శ్రీదేవి,కళావతి, పద్మరాజు, సుభాని, భార్గవ్, ఈశ్వరరావు, టి.దొరబాబు, శ్రీనివాసరావు, రమణ, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# పోలింగ్ రోజు జాగ్రత్తలపై అవగాహన సదస్సు



పెరవలి, మేజర్ న్యూస్ : పెరవలి దీపిక ఫంక్షన్ హాల్ నందు ఏప్రిల్ 15వ తేదీ బుధవారం నిడదవోలు నియోజకవర్గం పెరవలి మండలం జనసేన తెలుగుదేశం భారతీయ జనతా పార్టీలకి సంబంధించి బూత్ కన్వీనర్ మరియు బూత్ వారియర్స్‌కి వర్క్ షాప్ నిర్వహించి దిశా నిర్దేశం చేసిన నిడదవోలు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ మాజీ శాసనసభ్యులు మరియు ఇంఛార్జి బూరుగుపల్లి శేషారావు ఈ సందర్భంగా బూత్ కన్వీనర్ల బాధ్యతలు వారు తీసుకోవాల్సిన జాగ్రత్తలు పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పెరవలి మండల తెదేపా అధ్యక్షుడు అధికాల కృష్ణమ్మ తెదేపా నాయకులు సలాది కృష్ణమూర్తి భూపతి రాజు రవివర్మ బొడ్డు రామాంజనేయులు వాకలపూడి వీర్రాజు కంటిపూడి సూర్యనారాయణ ముల్లపూడి రాజేంద్రప్రసాద్ అనపర్తి సాంబమూర్తి నల్లాకుల వెంకటేశ్వరరావు సనాది శ్రీహరి రెడ్డి సత్యనారాయణ వేంద్ర వెంకట రామ్మూర్తి తదితర నాయకులతోపాటు బూత్ కన్వీనర్లు గానియమించబడ్డా కార్యకర్తలు అందరూ ఈ సమావేశానికి హాజరయ్యారు.

# అంబేద్కర్ ఆశయాలకు కట్టుబడి పనిచేస్తున్న ముఖ్యమంత్రి



**గొల్లప్రోలు, మేజర్ న్యూస్ :** అంబేద్కర్ ఆశయాలకు కట్టుబడి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పనిచేస్తున్నారని పిఠాపురం నియోజకవర్గం వైయస్సార్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వంగా గీత విశ్వనాథం పేర్కొన్నారు. గొల్లప్రోలు పట్టణ పరిధి 1 2, 3 వార్డులలో సోమవారం పిఠాపురం నియోజకవర్గం వైయస్సార్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వంగా గీత విశ్వనాథం పార్టీ శ్రేణులతో ఎన్నికల ప్రచారంలో భాగంగా గొల్లప్రోలు రంగప్ప చెరువు దళితవాడలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి కార్యకర్తలతో కలిసి పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా కాకినాడ ఎంపీ వంగా గీత మాట్లాడుతూ అంబేద్కర్ అంటే అన్ని వర్గాల ప్రజల ఆశాజ్యోతి అన్నారు. అంబేద్కర్ ఆశయాలకు కట్టుబడి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పనిచేస్తున్నారన్నారు. ఎన్నడూ లేని విధంగా ముఖ్యమంత్రి జగన్ అన్ని వర్గాల ప్రజలకు అండగా నిలిచి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న ప్రభుత్వం జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అన్నారు. జగన్మోహన్ రెడ్డి పార్టీ గుర్తు ఫ్యాన్ గుర్తుపై ప్రజల అమూల్యమైన ఓటును ముద్రించి పిఠాపురాన్ని వైయస్సార్ పార్టీకి ఎమ్మెల్యేగా గెలిపించే బాధ్యత జగన్మోహన్ రెడ్డి పార్టీ అభిమానులదే అన్నారు. ఏనాడైనా ఎప్పుడైనా అందరికి అందుబాటులో ఉంటూ నిరంతరం మీకోసం శ్రమించే నన్ను పిఠాపురం ఎమ్మెల్యేగా ఫ్యాన్ గుర్తుపై ఓటేసి నాకు విజయాన్ని అంది ఇవ్వాల్సిందిగా ఎన్నికల ప్రచారంలో పిఠాపురం అభ్యర్థి వంగా గీతా విశ్వనాథం ప్రజలను కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో ఎమ్మెల్యే అభ్యర్థి వంగా గీత వెంట పిఠాపురం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మొగలి విమలా బాబ్జి, వైయస్సార్ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు మొగలి అయ్యారావు, గొల్లప్రోలు విశాల సహకార పరపతి సంఘం అధ్యక్షుడు జ్యోతుల బీముడు, రిటైర్డ్ సిపి ఇంజనీర్ అనిశెట్టి వెంకట సుబ్బారావు, కీర్తి వెంకటరమణ, పలువురు కౌన్సిలర్లు, గొల్లప్రోలు జడ్పిటిసి ఉలవకాయల నాగలావరాజు, పలువురు నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సంక్షేమానికి అభివృద్ధికి పునాది తెలుగుదేశం పార్టీ



**కాకినాడ, మేజర్ న్యూస్ :** తెలుగు రాష్ట్రాల్లో సంక్షేమానికి అభివృ ద్ధికి పునాది వేసింది తెలుగుదేశం పార్టీ అని, ఆనాడు నందమూరి తారక రామారావు తదుపరి చంద్రబాబు నాయుడు తెలుగు రాష్ట్రాల్లోనూ అభివృద్ధి పథంలో నడిపించి సంక్షేమ పథకాలు అందించి పాలన సాగించారని కాకినాడ సిటీ అసెంబ్లీ నియోజకవర్గ తెలుగుదేశం జనసేన బిజెపి కూటమి అభ్యర్థి వనమాడి కొండబాబు పేర్కొన్నారు. ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా సోమవారం స్థానిక 16 వ డివిజన్ నందు కొండబాబు తెలుగుదేశం జనసేన బిజెపి శ్రేణులతో కలిసి ఇంటింట ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి కాకినాడ సిటీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనను, గ్లాస్ గుర్తుపై ఓట్లు వేసి ఎంపీగా పోటీ చేస్తున్న తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్ ను గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ సంక్షేమానికి అభివృద్ధికి ప్రాధాన్యతిస్తూ తెలుగుదేశం పార్టీ పరిపాలన సాగిస్తే, వైసీపీ ప్రభుత్వం అభివృద్ధిని సంక్షేమాన్ని విస్మరించి దోపిడీఏ ధ్యేయంగా పాలన కొనసాగించింది అని, వైసిపి అరాచక దోపిడీ పాలనలో కాకినాడ నగర ప్రజలు ఆర్థిక ఇబ్బందులతో పాటు అనేక కష్టాలను ఎదురుకోవడం జరిగిందని, గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో కేంద్ర రాష్ట్ర సహకారాలతో కాకినాడ సిటీకి మొదటి విడతలో 4600 టిడ్కో గృహాలను మంజూరు చేసి 2400 గృహాలను పూర్తి చేస్తే, తెలుగుదేశం ప్రభుత్వం నిర్మించిన గృహాలకు భవనాలకు రంగులు వేసి ప్రారంభించడం తప్ప, కాకినాడ నగరానికి ఎమ్మెల్యే చేసిందేమీ లేదని, నగరంలో గృహ నిర్మాణాలకు ఐదేళ్ల వైసిపి పాలనలో ఒక్క హౌసింగ్ లోను రుణం అందించిన సందర్భాలు కూడా లేవని, వైసిపి అవినీతి అరాచక పాలన నుండి కాకినాడ నగరానికి విముక్తి కలగాలంటే సైకిల్, గ్లాస్ గుర్తులపై ఓట్లు వేసి కూటమి అభ్యర్థులను గెలిపించి చంద్రబాబు పవన్ కళ్యాణ్ సారధ్యంలో తెలుగుదేశం జనసేన బిజెపి కూటమి ప్రభుత్వాన్ని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మల్లాడి చిన్నా, కోనాడ ప్రకాష్, మద్దు విజయ్ కుమార్, సికోటి సింగ్, వరిపిల్లి ప్రసాద్, దోమ రాజు, మల్లాడి రాజు, చింతా సతీష్, రేకాడి లోవరాజు, మండపాక దుర్గా ప్రసాద్, తెలుగుదేశం జనసేన బీజేపీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీలో ముగిసిన శిక్షణా కార్యక్రమం




గండేపల్లి, మేజర్ న్యూస్ : ఆర్టెక్ సాఫ్టువేర్ సొల్యూషన్ అండ్ ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాలలో ఈసిఇ విభాగం నందు "ఇంట్రడక్షన్ టు మాట్ లాబ్" అనే కోర్సుకు బూట్క్యాంప్ విజయవంతంగా నిర్వహించడం జరిగింది అని కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ డా.డోలా సంజయ్ ఎస్. తెలిపారు. ఈ కార్యక్ర మంలో విద్యార్థులకు ఎలక్ట్రానిక్ రంగంలో వినియోగించే ఎంబెడెడ్ సిస్టం బోర్డులు వాటిలో ఉపయోగించే మాట్‌లాబ్ సాఫ్ట్వేర్,సిములింక్,కోడ్ జనరేషన్, కోడ్‌డీబగ్గింగ్,డంపింగ్‌పద్ధతి,మరియువాటిఅప్లికేషన్స్‌గురించి వివరించారు. రియల్ టైం ఇండస్ట్రియల్ ఎంబెడెడ్ సిస్టం ఎక్స్పర్ట్స్ అయిన చంద్రశేఖర్ నామాల గారు మరియు అనిల్ కుమార్ పొన్నగంటి గారుశిక్షణ అధిపతిలుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈసందర్భంగా ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ డా.డోలా సంజయ్ ఎస్ మాట్లాడుతూ ఇటువంటి బూట్క్యాంపులు వలన విద్యార్థులు నైపుణ్యాలను మెరుగుపరిచి వారిఎలక్ట్రానిక్స్ విభాగం నందు ఉద్యోగాల సాధనకు మరింత దోహదపడతాయని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో డీన్ మరియు అసోసియేట్ ప్రొఫెసర్ డా.డి.కిషోర్, ఈసీఈ విభాగం అధిపతి డా. ఆర్. వి.విజయ కృష్ణ, ఆర్.టెక్ కోఆర్డినేటర్ లు అసిస్టెంట్ ప్రొఫెసర్ సిద్దాని దుర్గా ప్రసాద్, టెక్నీషియన్ నవీన్ పాల్గొన్నారు.

# సిపిఐ ఎంఎల్ అభ్యర్థిగా పల్లాల లచ్చిరెడ్డి



రంపచోడవరం, మేజర్ న్యూస్ : రంపచోడవరం ఎస్టీ అసెంబ్లీ నియోజకవర్గం సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ అభ్యర్థిగా పల్లాల లచ్చిరెడ్డి ని పార్టీ నాయకులు ఖరారు చేసారు. రంపచోడవరం మండలం బూసిగూడెం పంచాయతీ పరిధిలోని కొత్తపాకలు గ్రామానికి చెందిన లచ్చిరెడ్డి 1990 సంవత్సరం నుండి 1997 వరకు స్పెషల్ సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ డిపార్ట్మెంట్ లో రంపచోడవరం కాకినాడ ఏలూరు బుట్టాయిగూడెం పరిసర ఏజెన్సీ ప్రాంతాల్లో పనిచేసినట్లు పార్టీ నాయకులు తెలిపారు.

ఆ తర్వాత ఉద్యోగానికి రాజీనామా చేసి పార్టీ కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొన్నారు. భూపతి పాలెం ప్రాజెక్టు నిర్వాసితుల సమస్యలపై పోలవరం నిర్వాసితుల ఆర్ అండ్ ఆర్ సమస్యలు ప్యాకేజీ పై పోరాట కార్యక్రమాలు పాల్గొన్నారు. రంప పందికుంట బైలు భూములు, చిలకమామిడి, దేవీపట్నం మండలంలోని గ్రామాల్లో భూ పోరాటాలలో లచ్చిరెడ్డి పాల్గొన్నారు. 2005 సంవత్సరంలో లచ్చిరెడ్డి బూసిగూడెం సర్పంచ్ గా సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ తరపున ఎన్నికయ్యారు. 2013 నుండి 2024 వరకు లచ్చిరెడ్డి ఆదిలక్ష్మి సర్పంచ్ గా కొనసాగుతున్నారు. లచ్చిరెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యునిగా రంపచోడవరం డివిజనల్ కార్యదర్శిగా పార్టీ బాధ్యతలు నిర్వర్తిస్తున్నా.

# ముఖ్యమంత్రిపై దాడి సిగ్గుచేటు

**– చిన్నయ్య దొర**



**సామర్లకోట, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిపై జరిగిన భౌతిక దాడి ప్రజాస్వామ్యానికే సిగ్గుచేటు అని వైసిపి నాయకులు గోరకపూడి చిన్నయ్య దొర అన్నారు. సోమవారం సామర్లకోటలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాజకీయాల్లో శాశ్వత శత్రువులు గానే శాశ్వత మిత్రులు ఉండరని, ఎన్నికల అనంతరం అందరూ కలిసి పనిచేయాల్సి పరిస్థితి ఉంటుందన్నారు. ఎన్నికల సంఘం వెంటనే స్పందించాలన్నారు. చంద్రబాబు, పవన్ కళ్యాణ్, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి, ఇలా ప్రతి నేతపై దాడులు జరగటం దారుణం అన్నారు. నాయకులపై దాడులు సాంప్రదాయం మంచిది కాదని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.

# కేర్ క్యాంపెయిన్ ప్రోగ్రాంపై ఎంఎల్‌హెచ్‌పిలకు శిక్షణ




కాకినాడ, మేజర్ న్యూస్ : కమిషనర్, కుటుంబ సంక్షేమ శాఖ, మంగళగిరి వారి అదేసానుసారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.జె. నరశింహా నాయక్ అధ్యక్షతన జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి వారి సమావేశపు హాలు నందు నేషనల్ హెల్త్ మిషన్ మరియు నూరా హెల్త్ సంయుక్తముగా సోమవారం కేర్ క్యాంపెయిన్ ప్రోగ్రాంపై ఎంఎల్‌హెచ్‌పి లకు కాకినాడ జిల్లాలో మొదటి శిక్షణ కార్యక్రమాలు ప్రారంభించడం జరిగినదని ఒక ప్రకటనలో తెలియజేసారు. జిల్లాలో ఉన్న 410 మంది ఎంఎ ల్‌హెచ్‌పిలకి బ్యాచ్‌ల వారీగా ట్రైనింగ్ ఉంటుందని తెలియ జేసారు. ఈ సందర్భముగా అధికారులు ఫ్లిప్ చార్ట్స్‌ని ఆవిష్కరించి సిసిపి హెల్త్ ఎడ్యుకేషన్ ద్వారా రోగులకు ఎంతో ఉపయో గపడుతుంది అని అభిప్రాయపడ్డారు. సిసిపి ఫ్లిప్ చార్ట్స్ ద్వారా గర్భవతులకు, గర్భం తరవాత సంరక్షణ ఎన్‌సిడి, పిల్లలు మరియు కిశోర బాలబాలికలకు అర్థమయ్యేలా హెల్త్ ఎడ్యుకేషన్ మరియు తగు సూచనలు ఇవ్వచ్చు అని తెలియజేసారు. ఎంసిసిఎస్ మొబైల్ సర్వీసు కూడా అందుబాటులో ఉంటుంది అని చెప్పారు. ఈ కార్యక్రమంలో డాక్టర్. కె.రత్న కుమార్, డి.ఐ.ఒ, ప్రోగ్రాం కన్సల్టెంట్ (సిసిపి) డా. కార్తీక్, విజయవాడ, టిఓటి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ తులసి, చేబ్రోలు పిహెచ్‌సి మరియు 45 మంది ఎంఎల్‌హెచ్‌పి లు, డి.పి.ఒ మహేష్ మరియు డెమో సిబ్బంది పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
తూర్పుగోదావరి
మంగళవారం
16 ఏప్రిల్ 2024


## వెంకన్న హుండీ ఆదాయం రూ.90 లక్షలు



ఆత్రేయపురం, మేజర్ న్యూస్ : కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వరస్వామివారి హుండీ ఆదాయాన్ని సోమవారం లెక్కించారు. 26 రోజుల కాలానికి రూ.90,90,850లు, బంగారం 22 గ్రాములు, వెండి 700 గ్రాములు, పలు దేశాల విదేశీ కరెన్సీ నోట్లు, క్షేత్రపాలకుడు విశ్వేశ్వరస్వామి వారి ఆలయ హుండీ ఆదాయం రూ.2,33,164లు సమకూరింది. ఈ లెక్కింపు కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ భూపతి రాజు కిషోర్ కుమార్, పర్యవేక్షణాధికారులు అసిస్టెంట్ కమిషనర్ నాగ మల్లేశ్వరరావు, సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## వడగాల్పులు, ఎండ తీవ్రతకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

– తాసిల్దార్ నాజీముల్లాషా



చింతూరు, మేజర్ న్యూస్ : విపత్తుల నిర్వహణ సంస్థ హెచ్చరికల నేపథ్యంలో చింతూరు మండలంలో ఎండ తీవ్రతతో పాటు వడగాల్పులు వీచే అవకాశం ఉందని విపత్తుల నిర్వహణ సంస్థ హెచ్చరించిందని, ఎండ తీవ్రత పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తాసిల్దార్ నాజీముల్లాషా పేర్కొన్నారు. ప్రజలు వీలైనంత వరకు ఉదయం 11 నుంచి సాయంత్రం 4 వరకు ఎండలో బయటకు వెళ్ళటం తగ్గించుకోవాలి అని అన్నారు. తప్పనిసరి పరిస్థితుల్లో బయటకు వెళ్ళాల్సి వస్తే తలకి టోపి పెట్టుకోవాలి లేదా రూమాలు కట్టుకోవాలని, గొడుగును ఉపయోగించాలని, ఎక్కువగా మంచినీరు, మజ్జిగ, గ్లూకోజు, నిమ్మరసము, కొబ్బరినీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు నీటిలో కలుపుకొని త్రాగవలెనని సూచించారు. తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.

# ఇండియా కూటమి బలపరిచిన సిపిఎం అభ్యర్థులను గెలిపించాలి

**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** ఇండియా కూటమి బలపర్చిన సిపిఎం అభ్యర్థులను గెలిపించాలని, గిరిజనులను, దేశాన్ని నాశనం చేస్తున్న బిజెపి కూటమిని ఓడించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి. వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు. రంపచోడవరం సిపిఎం కార్యాలయంలో సిపిఎం పార్టీ తరపున పోటీ చేస్తున్న అరకు పార్లమెంట్ అభ్యర్థి పాచిపెంట అప్పలనర్స, రంపచోడవరం అసెంబ్లీ నియోజకవర్గం అభ్యర్థిగా పోటీ చేస్తున్న లోతా రామారావు పరిచయ కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సమావేశానికి సిపిఎం రంపచోడవరం జిల్లా కార్యదర్శి బొప్పెన కిరణ్ అధ్యక్షత వహించారు. ఈసందర్భంగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ దేశవ్యాపితంగా ఇండియా కూటమి బలపర్చిన అభ్యర్థులను గెలిపించడం ద్వారా దేశాన్ని రక్షించుకోగలుగుతామని అన్నారు. దేశాన్ని నాశనం చేయడానికి బిజెపి కంకణం కట్టుకుందని, అన్నదమ్ములా ఉన్నవారిని విడదీయడానికి ప్రయత్నం చేస్తుందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థల అమ్మకం, ప్రజల ఆస్థి అయిన సహజ



వనరులను కార్పోరేట్ సంస్థలకు కట్టబెట్టడం బిజెపికి అలవాటుగా మారిందని విమర్శించారు. ఏజెన్సీ ప్రాంతంలోని వనరులను దోచుకుంటున్నారని, యువతకు ఉపాధి లేకుండా చేస్తున్నారని విమర్శించారు. ఏజెన్సీ ప్రాంత అభివృద్ధికి కృషి చేస్తున్న సిపిఎం అభ్యర్థులను గెలిపించాలని కోరారు. అరకు పార్లమెంట్ అభ్యర్థి అప్పలనర్స మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో విద్యా, ఉపాధి, వైద్యం, విద్య, మంచినీరు ప్రధాన అంశాలపై కేంద్రీకరించి పని చేయాలని నిర్ణయించామన్నారు. సిపిఎం గెలుపు మన ప్రాంత అభివృద్ధికి తోడ్పడుతుందన్నారు. రంపచోడవరం నియోజకవర్గం అభ్యర్థి లోతా రామారావు మాట్లాడుతూ పోలవరం నిర్వాసితుల సమస్యలను పరిష్కరించడంలో వైసిపి, టిడిపి, బిజెపి పూర్తిగా విఫలమయ్యాయని అన్నారు. నిర్వాసితుల కోసం పోరుబాట పట్టింది సిపిఎం పార్టీ నే అని గుర్తు చేసారు. ప్రతీ మండలానికి డబై గ్రామాలుంటే సంవత్సరానికి ఒక గ్రామాన్ని అభివృద్ధి చేసినా అన్ని గ్రామాలు ఈపాటికి అభివృద్ధి చెంది ఉండేవన్నారు. కాంగ్రేస్ పార్టీ మండల అధ్యక్షులు నక్కా బాలశివరామకృష్ణ, మండల కమిటీ సభ్యులు చుక్కా సంతోష్ కుమార్, ఆదివాసీ సంఘం నాయకులు శ్రీనివాసరెడ్డి, సిపిఎం నాయకులు వాణిశ్రీ, చికిలింత సర్పంచ్ కోండ్ల సూరిబాబు పాల్గొన్నారు. ఉమ్మడి గోదావరి జిల్లాల శాసనమండలి సభ్యులు ఇళ్ళ వెంకటేశ్వరరావు సిపిఎం పార్లమెంట్, అసెంబ్లీ అభ్యర్థులకు అభినందనలు తెలిపారు.

## భీమేశ్వర ఆలయానికి బంగారు ఆభరణం అందజేత



సామర్లకోట, మేజర్ న్యూస్ : పంచారామా క్షేత్రం అయిన సామర్లకోట కుమార రామ. భీమేశ్వరాలయానికి గాజువాక కు చెందిన భక్తుడు ఆత్మకూరి వెంకట్రాజు, అతని కుమారుడు ఆత్మకూరి చక్రవర్తిలు సుమారు రూ. 2. 14 లక్షల విలువగల తెలుగు అక్షమాల బంగారు అభరణాన్ని సోమవారం ఆలయానికి అందజేశారు. సంప్రోక్షణ పూజల అనంతరం ఈ ఆభరణాన్ని అందజేశారు. ఆలయ ఈవో బళ్ల నీలకంఠం ఆధ్వర్యంలో పండితులు సోమేశ్వర శర్మ, చెరుకూరి రాంబాబు, వినయ్‌లచే ముందుగా ఆభరణానికి పూజలు చేశారు. అనంతరం దాత వెంకటరాజ్ దంపతులు చేతుల మీదుగా స్వీకరించారు.

## కొత్తపేటకు చేరిన ఈవీఎం యంత్రాలు



**కొత్తపేట, మేజర్ న్యూస్ :** జరగబోయే సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో పార్లమెంట్ కు సంబంధించిన ఈవీఎం యంత్రాలు ఆదివారం రాత్రి కొత్తపేటకు చేరుకున్నాయి. స్థానిక ఆర్డీఓ,రిటర్నింగ్ అధికారి జి.వి.వి సత్యనారాయణ ఆధ్వర్యంలో రెవెన్యూ సిబ్బంది కొత్తపేట బాయ్స్ హైస్కూల్ వద్ద స్ట్రాంగ్ రూమ్ ఏర్పాటు చేశారు. ప్రధాన రాజకీయ పార్టీల నాయకులు స్ట్రాంగ్ రూమ్ ల వద్దకు చేరుకున్నారు. అధికారులు వారి సమక్షంలో ఈవీఎం యంత్రాలను తీసుకోవచ్చిన వాహనాలను వారి సమక్షంలో తెరచి వాటినీ స్ట్రాంగ్ రూమ్ లో పెట్టించారు. ఈ సందర్భంగా రెవిన్యూ అధికారులు మాట్లాడుతూ అసెంబ్లీ పరిధిలో మొత్తం 262 పోలింగ్ బూతులు ఉన్నాయని,వీటికోసం 314 బ్యాలెట్ యూనిట్లు,314 కంట్రోలింగ్ యూనిట్లు,340 వి.వి ప్యాడ్లు యంత్రాలను ఇక్కడ భద్రపరచినట్లు రిటర్నింగ్ అధికారి వివరించారు. 262 బూతుల కోసం అదనంగా ముందుస్తూ జాగ్రత్త చర్యల్లో భాగంగా ఈవిఎం యంత్రాలు అదనంగా ఉన్నట్టు చెప్పారు. రాజకీయ పార్టీలకు చెందిన నాయకుల సంతకాలు సేకరించి స్ట్రాంగ్ రూమ్‌లను మూసివేశారు. రావులపాలెం సి.ఐ రామ్ కుమార్ ఆధ్వర్యంలో సి.ఐ.ఎస్.ఎఫ్ సిబ్బందితో స్ట్రాంగ్ రూమ్ వద్ద కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు.

## ఘనంగా నవగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం



రంపచోడవరం, మేజర్ న్యూస్ : అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం లోని సంత మార్కెట్ చివర కాలువ ఒడ్డున కొలువైన శ్రీ ఉమా రామలింగేశ్వరస్వామివారి ఆలయ ఆవరణలో నవగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం సోమవారం ఘనంగా నిర్వహించారు. ప్రధాన ఋత్వికులు మల్లాది కిరణ్ కుమార్ శర్మ ఆధ్వర్యంలో బర్డ్ నెస్ట్ అధినేత మిర్తివాడ కరుణశ్రీ కృష్ణారెడ్డి దంపతుల ఆర్థిక సహకారంతో సహ ఋత్వికుల బృందం శివశర్మ, సాయిశర్మ, వంశీకృష్ణ శర్మ, గణేష్ శర్మ అత్యంత ఘనంగా చేశారు. ఈ సందర్భంగా స్వామి వారికి ఆలయ అర్చకులు బ్రహ్మశ్రీ లింగాల సీతారామాంజనేయశర్మ ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మహా అన్న సమారాధన చేయించారు. విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో మిర్తివాడ కరుణశ్రీ క్రిష్ణారెడ్డి దంపతులు, వారి కుమారులు కోడలు దంపతులు, రామోజీ నాగరాణి శ్రీనివాసరావు దంపతులు, బాలనాగు పావని, లీలా నాగగుప్తా దంపతులు, ఆలయ కమిటీ చైర్మన్ దంపతులు పింజర్ల ప్రభ నాగవీరభద్రరావు దంపతులు తో పాటు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారని ధర్మ ప్రచార భక్త మండలి సమన్వయ కర్త నల్లమిల్లి వేంకట రామారెడ్డి తెలియచేసారు.

## గొల్లప్రోలు 8వ వార్డులో జనసేన ఎన్నికల ప్రచారం



గొల్లప్రోలు, మేజర్ న్యూస్ : గొల్లప్రోలు పట్టణం పాపయ్య సావిడివీధి ఎనిమిదో వార్డులో సోమవారం పిఠాపురం నియోజకవర్గం జనసేన టిడిపి బిజెపి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి పవన్ కళ్యాణ్ గుర్తు గాజు గ్లాసుపై ప్రజలు ఓట్లేసి పవన్ కళ్యాణ్‌ను గెలిపించాలని ఆ పార్టీ కార్యకర్తలు ఎనిమిదవ వార్డులో ఇంటింటా ప్రచారం సాగిస్తూ, కరపత్రాలు పంచుతూ ప్రజలను ఓట్ల అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో పేకేటి సుబ్రహ్మణ్యం, అనిశెట్టి చక్రధర్, గుండ్ర సతీష్, సిద్ధ అనిల్, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# 19న సిఎం సభలు



**కాకినాడ, మేజర్ న్యూస్ :** ముఖ్యమంత్రి జగన్ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా పర్యటన ఖరారు అయింది. ఆయన 19వ తేదీ ఉదయం తూర్పుగోదావరి జిల్లా కేంద్రం రాజమండ్రిలో సభలో పాల్గొంటారు. పెద్దాపురం నుంచి సామర్లకోట మీదుగా ఏడిబి రోడ్డులో కాకినాడ రూరల్ చేరుకుంటారు. కాకినాడ రూరల్ లో సిద్ధం సభలో ముఖ్యమంత్రి ప్రసంగిస్తారు. ఈ సభ ముగిసిన తర్వాత పిఠాపురం, కత్తిపూడి సెంటర్, అన్నవరం మీదుగా తుని నుంచి యలమంచిలి వెళతారు. అయితే ఇప్పటివరకు రాజమండ్రి, కాకినాడ రూరల్ సభలను ఖరారు చేశారు. అయితే పిఠాపురం లో రోడ్ షోలో పాల్గొనాలని అక్కడ ప్రసింగించాలని పిఠాపురం నుంచి పోటీ చేస్తున్న వైసీపీ అభ్యర్థి, కాకినాడ ఎంపీ వంగా గీత కోరుతున్నారు.అలాగే కత్తిపూడి సెంటర్‌లో సిఎం ప్రచారం నిర్వహించాలని ప్రత్తిపాడు అభ్యర్థి అడుగుతున్నారు. యలమంచిలికి తుని మీదుగా వెళ్ళాలి కాబట్టి తునిలో ప్రసంగించాలని అక్కడి నుంచి పోటీ చేస్తున్న రోడ్లు భవనాల శాఖ మంత్రి దాడిశెట్టి రాజా కోరుతున్నారు. ఇన్ని ప్రదేశాలలో ప్రసంగాలు పెడితే యలమంచిలి సిద్ధం సభ జాప్యం జరుగుతుంది కాబట్టి సీఎం వీటిపై ఇంకా నిర్ణయం తీసుకోలేదని పార్టీ నాయకులు చెబుతున్నారు. అయితే రాజమండ్రి, కాకినాడ రూరల్ సిద్ధం సభలు ఖరారు అయ్యాయని కాకినాడ జిల్లా వైసీపీ అధ్యక్షులు, రూరల్ ఎమ్మెల్యే, రూరల్ అభ్యర్థి కురసుల కన్నబాబు తెలిపారు. రూరల్‌లో భారీ ఎత్తున ఏర్పాట్లు చేస్తున్నారు. ముఖ్యమంత్రి జగన్‌పై గులక రాయి దాడి జరిగిన తర్వాత జిల్లాకు రానుండడంతో ఎలాంటి అపశృతులు జరగకుండా ఇప్పటినుంచే పోలీసు వర్గాలు భారీ తనిఖీలు నిర్వహిస్తున్నాయి. అదేవిధంగా సభా ప్రాంగణాన్ని కూడా 17వ తేదీన పోలీసులు స్వాధీనం చేసుకోనున్నారు. పూర్తిస్థాయి తనిఖీలతోపాటు మెటల్ డిటెక్టర్లు కూడా ఏర్పాటు చేస్తున్నట్లు చెబుతున్నారు. ఏడు నియోజకవర్గాల నుంచి భారీ ఎత్తున జన సమీకరణ చేస్తున్నారు. ఇందుకోసం ప్రత్యేకంగా బస్సులు ఏర్పాటు చేసినట్లు జిల్లా పార్టీ కార్యాలయం వర్గాలు తెలిపాయి. 2019 ఎన్నికల్లో కూడా ముఖ్యమంత్రి జగన్ కాకినాడ పార్లమెంటుకు సంబంధించి కాకినాడ రూరల్ లోనే సభ ఏర్పాటు చేశారు. అదే సెంటిమెంట్ ను పరిగణలోకి తీసుకుని ఇప్పుడు కూడా రూరల్ లోనే ఏర్పాట్లు చేస్తున్నారు. ఏడు నియోజకవర్గాల నుంచి పోటీ చేస్తున్న అభ్యర్థులతో పాటు కాకినాడ ఎంపీ చలమలశెట్టి సునీల్ లను ఇక్కడ నుంచి ప్రజలకు ముఖ్యమంత్రి జగన్ పరిచయం చేయనున్నారు. ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లు పరిశీలించే ఎమ్మెల్సీ తలసిల రఘురాం ఇప్పటికే జిల్లాకు వచ్చి వెళ్లారు. 17వ తేదీన మళ్లీ తిరిగి రానున్నారు. ఆ రోజు నుంచి ముఖ్యమంత్రి సభ ఏర్పాటు జరుగుతాయి.

## డోమెస్టిక్ (గృహ) సిలిండర్ల వినియోగములో అక్రమాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు

– రీజనల్ విజిలెన్స్ & ఎన్ఫోర్స్మెంట్ అధికారి కె.ఎస్.ఎస్.వి. సుబ్బారెడ్డి



**రాజమహేంద్రవరం,మేజర్‌న్యూస్ :** డోమెస్టిక్ (గృహ) సిలిండర్ల వినియోగములో అక్రమాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని రీజనల్ విజిలెన్స్ & ఎన్ఫోర్స్మెంట్ అధికారి కె.ఎస్.ఎస్.వి సుబ్బారెడ్డి హెచ్చరించారు.సోమవారం రీజనల్ విజిలెన్స్ & ఎన్ఫోర్స్మెంట్ అధికారి కె.ఎస్.ఎస్.వి సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో విజిలెన్స్ అధికారులు, రెవెన్యూ, సివిల్ సప్లయ్స్ అధికారులు కాకినాడ జిల్లాలోని పిఠాపురం పట్టణములోని ఫుడ్ పాయింట్స్ నందు డోమెస్టిక్ (గృహ) సిలిండర్లును వాణిజ్య ప్రయోజనం కొరకు ఉపయోగించుచున్నారు అన్న సమాచారం మేరకు రెండు ఫుడ్ సెంటర్స్ నందు తనిఖీలు నిర్వహించారు.

1.పిఠాపురం పట్టణములోని స్టువర్ట్ పేటలో గల హరివిల్లు ఫుడ్స్‌ను తనిఖీ చేయగా 07 డోమెస్టిక్ (గృహ) సిలిండర్లును వాణిజ్య ప్రయోజనం కొరకు ఉపయోగించుట కారణముగా సి.ఎస్.డి.టి, పిఠాపురం వారు సదరు 07 డోమెస్టిక్ (గృహ) సిలిండర్లును స్వాధినపర్చుకొని హరివిల్లు ఫుడ్స్ ఓనర్ రావుల శేషు కుమార్‌పై యు/ఎస్ 6ఎ ఆఫ్ ఇ.సి. చట్టం 1955 & ఎల్.పి.జి. (సరఫరా & పంపిణీ నియంత్రణ) ఆర్డర్ 2000 క్రింద కేసు నమోదు చేశారు. పిఠాపురం పట్టణములోని స్టువర్ట్‌పేటలో గల శ్రీ శ్రీ బిరియాని పాయింట్ ను తనిఖీ చేయగా 05 డోమెస్టిక్ (గృహ) సిలిండర్లును వాణిజ్య ప్రయోజనం కొరకు ఉపయోగించుట కారణముగా సి.ఎస్.డి.టి, పిఠాపురం వారు సదరు 05 డోమెస్టిక్ (గృహ) సిలిండర్లును స్వాధినపర్చుకొని శ్రీ బిరియాని పాయింట్ ఓనర్ పిల్లా శ్రీనివాస్‌పై యు/ఎస్ 6ఎ ఆఫ్ ఇ.సి. చట్టం 1955 & ఎల్.పి.జి. (సరఫరా & పంపిణీ నియంత్రణ) ఆర్డర్ 2000 క్రింద కేసు నమోదు చేశారు.ఈ తనిఖిలలో విజిలెన్స్ అధికారి జగన్నాధరెడ్డి, లక్ష్మీనారాయణ, సి.ఎస్.డి.టి ఇస్మాయిల్ మరియు జీవానందం, లోవరాజు పాల్గొన్నారు.

## సంకీర్ణ ప్రభుత్వం అధికారం చేపట్టాక రైతుకు కౌలు రైతుకు సంవత్సరానికి రూ.20,000 ఆర్థిక సహాయం

– జ్యోతుల నెహ్రూ కుమార్తె తోట సునీత

**కిర్లంపూడి, మేజర్ న్యూస్ :** కిర్లంపూడి మండలం జగపతినగరంలో జగ్గంపేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ అభ్యర్థి జ్యోతుల నెహ్రూ గెలిపించాలని జ్యోతుల నెహ్రూ కుమార్తె తోట సునీత ఇంటింటి ప్రచారం నిర్వహించారు. సంకీర్ణ ప్రభుత్వం అధికారం చేపట్టాక రైతులను ఆదుకునేందుకు రైతులకు, కౌలు రైతుల సంవత్సరానికి 20 వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేయడం జరుగుతుందని ఆమె అన్నారు. జగన్మోహన్ రెడ్డి పరిపాలనంతా అక్రమ కేసులతో, దౌర్జన్యాలతోనే కొన సాగిందని వివేక హత్య కేసులో నిందితులను జగన్మోహన్ రెడ్డి కాపాడుతున్నాడంటూ సొంత చెల్లిలే అంటుందని అన్నారు. చెల్లెలకు తల్లి విజయమ్మకు ఏ విధమైన న్యాయం చేయలేదని జగన్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు ఏమి న్యాయం చేశారని ప్రశ్నించారు. అదేవిధంగా రాష్ట్రంలో ఆడబిడ్డలు ప్రతిరోజు హింసలకు గురవుతుంటే జగన్మోహన్ రెడ్డి ఏ విధమైన చర్యలు చేపట్టలేదని సునీత అన్నారు.

రాబోవు సార్వత్రిక ఎన్నికలలో టిడిపి జనసేన కూటమికి మద్దతుగా నిలవాలని ఆమె ప్రజలను కోరారు. జగ్గంపేట నియోజకవర్గం ప్రగతి బాటలో నడవాలంటే తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు తన తండ్రి జ్యోతుల నెహ్రూ కు సైకిల్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఆమె ప్రతి ఒక్కరినీ కోరుతూ ప్రచారం ముందుకు సాగించారు. ఈ కార్యక్రమంలో తోట సర్వారాయుడు, కాళ్ల వెంకటేష్, ఆళ్ల బాబులు, దొడ్డిపట్ల బుజ్జి, జ్యోతుల సత్యమూర్తి, మండపాక శ్రీ బాబు, పిండి బుజ్జి పాల్గొన్నారు.





## కూటమితోనే రాష్ట్రానికి భవిష్యత్

– అరాచక పాలన అంతం చేయాలి

– నియోజక వర్గ కోఆర్డినేటర్ పిల్లి సత్యనారాయణమూర్తి



**కాకినాడ రూరల్, మేజర్ న్యూస్ :** కూటమిని అధికారంలోకి తెస్తేనే రాష్ట్రానికి భవిష్యత్తు ఉంటుందని టిడిపి రాష్ట్ర కార్యదర్శి, నియోజక వర్గ కోఆర్డినేటర్ పిల్లి సత్యనారాయణమూర్తి అన్నారు. కరప మండలం యండమూరు గ్రామంలో కూటమి ఉమ్మడి అసెంబ్లీ, పార్లమెంట్ అభ్యర్థులు పంతం నానాజీ, తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ కి మద్దతుగా మాజీ ఎంఎల్ఏ "పిల్లి" దంపతులు తమ శ్రేణులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించి ప్రతీ ఇంటికి వెళ్లి బాబు ష్యూరిటీ – భవిష్యత్తుకు గ్యారెంటీ పథకాలను వివరిస్తూ గాజు గ్లాస్ గుర్తుకు ఓటేయాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా కోఆర్డినేటర్ పిల్లి సత్యనారాయణమూర్తి, మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి మాట్లాడుతూ... వైసిపి ఐదేళ్ల పాలనలో రాష్ట్రం అప్పుల పాలై అభివృద్ధికి నోచుకోక సర్వనాశనం అయిందని, జగన్ రెడ్డి పనితీరుతో రాష్ట్రం అభివృద్ధిలో 30 ఏళ్లు వెనక్కి వెళ్లిందన్నారు. రాష్ట్రంలో వైసిపి అరాచక పాలనకు చరమగీతం పాడకపోతే పేదలు బ్రతికే పరిస్థితి లేదన్నారు. జగన్ బటన్ నొక్కుడు ఏంటో ప్రజలందరికీ తెలుసునన్నారు. సొంత బాబాయిని చంపినవారిని శిక్షించమని అడిగిన సొంత చెల్లికే సీఎం జగన్ న్యాయం చేయలేదన్నారు. అమరావతి రాజధాని చేస్తే చంద్రబాబుకు పేరు వస్తుందని మూడు రాజధానుల పేరుతో జగన్ నిర్వీర్యం చేశాడన్నారు. తెలుగుదేశం అధికారంలోకి రాకపోతే రాష్ట్రానికి భవిష్యత్ లేదని, రాష్ట్ర ప్రజల ఆస్తులకు రక్షణ ఉండదన్నారు. సంపద సృష్టించాలన్న రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలన్నా చంద్రబాబు ముఖ్యమంత్రిని చేయాలని, రాష్ట్రంలో ప్రజలంతా చేయి చేయి కలిపి కూటమిని గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో పంతం సందీప్, తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీలో పలువురు వైసీపీ నుండి చేరికలు



**పెరవలి, మేజర్ న్యూస్ :** నిడదవోలు నియోజకవర్గం సంబంధించి ఏప్రిల్ 15వ తేదీ సోమవారం పెరవలి మండలం కానూరు గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్ వాకలపూడి నర్సింహమూర్తి ఖండవల్లి గ్రామం (గవర్లపాలెం) నుండి వెలగట్ల శ్రీను కానూరు అగ్రహారం గ్రామం నుండి సత్తి చిన్నకాపు హరిదాసు కాశీవిశ్వనాథం హనుమంతు సత్యనారాయణ (పెద్దోడు) గరగ సత్యనారాయణ చెన్నా పెద్ద శ్రీను తదితరులు వైఎస్సార్సీపీ పార్టీకి రాజీనామా చేసి నిడదవోలు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంఛార్జి మరియు మాజీ శాసనసభ్యులు బూరుగుపల్లి శేషారావు సమక్షంలో తెలుగుదేశం పార్టీలో జాయిన్ అయ్యారు.

నిడదవోలు ఇంచార్జ్ గురుకుల శేషారావు వారికి పార్టీ కండువాలు వేసి తెలుగుదేశం పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.

ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు అతికాల కృష్ణమ్మ, డీసీఎంఎస్ మాజీ అధ్యక్షుడు భూపతిరాజు రవివర్మ, తెదేపా నాయకులు వాకలపూడి వీర్రాజు, హనుమంతు సుబ్రహ్మణ్యం సలాది కృష్ణమూర్తి, బొడ్డు రామాంజనేయులు, నల్లాకుల వెంకటేశ్వరరావు, సలాది శ్రీహరి వర్రే పెద్దకాపు మేడిచర్ల బుజ్జి తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.